# గుట్టుగా గంజాయి దందా..!



**గోదావరిఖని -నవభూమి:** మంథని మండల కేంద్రంలో అక్టోబరు 21న బస్సు డిపో సమీపంలో ఓ యువకుడిని పట్టుకున్న పోలీసులు అతని నుంచి 91 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.మంథని పట్టణానికి చెందిన పలువురు యువకులు గంజాయి మత్తుకు అలవాటు పడటంతో స్వయంగా మహారాష్ట్రకు వెళ్లి కొనుగోలు చేస్తున్నారు. తాము వినియోగించడంతో పాటు స్థానికంగా మరికొంతమందికి విక్రయిస్తున్నారు.అక్టోబరు 20న గోదావరిఖని గంగానగర్ సమీపంలో గంజాయి తాగుతున్న ఇద్దరు యువకులను పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి 80 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్‌లో కొనుగోలు చేస్తున్న యువకులు వారు తాగడంతో పాటు ఇతరులకూ సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. పోలీసులు ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్ చేశారు. గోదావరి వంతెన వద్ద అదే రోజు ముగ్గురు యువకులను రెండో పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకుని 70 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.గంజాయి మత్తుకు అలవాటు పడుతున్న యువకులు వారు వినియోగించడంతో పాటు ఇతరులకు సరఫరా చేస్తున్నారు. దీనిని విక్రయించడం ద్వారా సులువుగా డబ్బు సంపాదించేందుకు అలవాటు పడుతున్నారు. గంజాయిని మహారాష్ట్ర, హైదరాబాద్, విశాఖపట్నంలోని ఏజెన్సీ ప్రాంతాలకు వెళ్లి తీసుకువస్తున్నారు. జిల్లాలో గంజాయికి బానిసలుగా మారుతున్న యువత పెరిగిపోతున్నారు. మారుమూల ప్రాంతాలకు వెళ్లి ఎవరికంటా పడకుండా సిగరెట్లలో నింపుకుని తాగుతున్నారు.పొట్లాల రూపంలో సరఫరా జిల్లాలో గంజాయి రవాణా గుట్టుచప్పుడు కాకుండా సాగుతోంది. గొలుసుకట్టు విధానం ద్వారా సరఫరా అవుతోంది. జిల్లాలో ప్రధానంగా కోల్‌బెల్టు ప్రాంతమైన గోదావరిఖని, మంథనితో పాటు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో యువత ఎక్కువగా మత్తుకు బానిసలవుతున్నారు. వీరికి గంజాయి సరఫరా చేసేందుకు ఇతర ప్రాంతాలకు చెందిన అక్రమ రవాణాదారులు ఈ ప్రాంతాల్లో ఉన్న కొంత మంది యువతతో సంబంధాలు పెట్టుకుని సరఫరా చేస్తున్నారు. పెద్ద మొత్తంలో సరఫరా చేస్తే పోలీసులకు పట్టుబడే అవకాశం ఉందని భావించి చిన్న చిన్న పొట్లాల రూపంలో సరఫరా చేస్తున్నారు.పూర్తిగా అరికట్టేందుకు చర్యలు రమేశ్, ఏసీపీ, గోదావరిఖని గంజాయి రవాణాతో పాటు దానిని తాగుతున్న యువతను గుర్తించి కౌన్సెలింగ్ ఇస్తున్నాం. మార్పు రాకపోతే కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తాం. గంజాయి మత్తుకు అలవాటు పడినవారిలో కొందరు దానిని రవాణా చేస్తున్నట్లు మాకు సమాచారం ఉంది. వారిపై నిఘా పెట్టాం. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు దృష్టిసారించాలి. వారికి జాగ్రత్తలు చెప్పాలి. పోలీసుల పరంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశాం. ఈ ప్రాంతంలో గంజాయి వినియోగాన్ని పూర్తిస్థాయిలో నివారించేందుకు చర్యలు తీసుకుంటాం.

## పకడ్బందీగా తొలిరోజు

# ఇంటింటి జాబితా సర్వే








# నవభూమి కరీంనగర్

అనుబంధం

03 నవంబర్,2024 ఆదివారం పేజీలు:2

www.epaper.navabhoomi.in


## అంబరాన్నంటిన దీపావళి

# సంబరాలు

**కరీంనగర్ -నవభూమి:** జిల్లా వ్యాప్తంగా గురువారం దీపావళి వేడుకలు అంబరాన్నంటాయి. గురువారం మధ్యాహ్నం తర్వాత అమావాస్య రావడంతో సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు దీపావళి పూజలు జరుపుకున్నారు. శుక్రవారం స్వాతీ నక్షత్రంతో కూడిన అమావాస్య ఉదయ వ్యాప్తికి ఉండటంతో దీపావళి పూజలతో పాటు కేదారీశ్వర, సత్యనారాయణస్వామి వ్రతాలను ఆచరించారు. బాణాసంచా వెలుగులు, వ్రతాలు, లక్ష్మీ పూజలతో సందడి నెలకొంది. దీపావళి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. నగర సర్వతోముఖాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు.భగత్‌నగర్‌లో తన నివాసంలో మేయర్ యాదగిరి సునీల్‌రావు కుటుంబ సభ్యులు, డివిజన్, నగర వాసులతో వేడుకల్లో పాల్గొన్నారు. వంశపారంపర్య ఆచార సంప్రదాయాలను కాపాడుతూ భావి తరాలకు అందించడంలో భాగంగా దశాబ్ద కాలంగా ఉత్సవాలు శ్మశానంలో జరుపుకోవడం ఓ గొప్ప అనుభూతిగా భావిస్తున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. రాబోయే దీపావళికి నిధులు కేటాయించి చెత్తా చెదారం తీసివేయించి అన్ని వసతులు కల్పిస్తామని తెలిపారు. నగరంలోని 55వ డివిజన్‌లో కార్పొరేటర్ పెద్దపల్లి జితేందర్ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. పలు డివిజన్‌లలో ఆయా డివిజన్ల నాయకులు, కార్పొరేటర్లు వేడుకల్లో పాల్గొన్నారు.సమాధు దగ్గర సంబరాలు నగరంలోని బీట్ మార్కెట్ ఇరుపక్కల, సవరన్ స్ట్రీట్, ఆదర్శనగర్ ప్రాంతాల్లో గల సమాధుల్లో ప్రజలు గతించిన పెద్దలకు పూజలు నిర్వహించి బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీట్ మార్కెట్ హిందూ శ్మశాన వాటికలో జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ మెండి శ్రీలతా చంద్రశేఖర్ పాల్గొన్నారు.భారతమాత సేవలో తరిద్దాం...కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ భారతమాత సేవకు పునరంకితం అయి తరించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. దీపావళి వేడుకల్లో భాగంగా చైతన్యపురి మహాశక్తి దేవాలయంలో అమ్మవార్లకు చేసిన ప్రత్యేక అలంకార పూజల్లో పాల్గొన్నారు. అనంతరం దీపాలు వెలిగించి తన వ్యక్తిగత భద్రతా సిబ్బందితో కలసి టపాసులు కాల్చారు. స్వీట్లు తినిపించారు. ఆయన మాట్లాడుతూ స్వార్థం, కల్మషం, అహంకారం వీడి మంచి ఉత్తమ సమాజం కోసం ప్రయత్నం చేద్దామని పిలుపునిచ్చారు.మంత్రి పొన్నం నివాసంలో..మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో జరిగిన వేడుకల్లో మంత్రితో పాటు కుటుంబ సభ్యులు, పలువురు కాంగ్రేస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. మంత్రి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం జరిగిన కేదీశ్వర నోముల్లో మంత్రి, ఆయన సోదర సోదరీమణులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



